

శివ ఎన్‌క్లేవ్‌లో గణనాథుడిని దర్శించుకున్న నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి



కురమ సంఘం గణేశ్ మండపంలో పూజలు చేస్తున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్

శ్రీగణనాథం భజామ్యహం

- భక్తిశ్రద్ధలతో గణేశ్ చవితి పూజలు
- మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి నియోజకవర్గంలో వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. గణేశ్ మండపాల్లో నిర్వాహకులు ప్రత్యేక పూజలు, అన్నదానాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పలు పార్టీల నాయకులు గణనాథులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.

లడ్డూ వేలం పాట...

శ్రీనివాసనగర్ కాలనీ పార్కులో ఆదివారం గణపతి ఊరేగింపు ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమం, ఉట్టి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జరిగిన లడ్డూ వేలం పాటలో కార్పొరేటర్ ఉప్పలూరి రాఘవేంద్రరావు 1 లక్ష 16 వేల, 116కు దక్కించుకున్నారు.



గాయత్రినగర్‌లో జరిగిన గణేశ్ పూజలో పులిగొళ్ల శ్రీలక్ష్మీ, శ్రీనివాస్ యాదవ్ తదితరులు



దేవిస్థాన హోమ్స్‌లో అన్నదాన కార్యక్రమం



కూకట్‌పల్లిలో గణేశ్ మండపం వద్ద చిన్నారులు



మోతీనగర్‌లోని నోబుల్ సఫైర్ అపార్ట్‌మెంట్ గణనాథుడిని నిమజ్జనం చేయడానికి వచ్చిన భక్తులు



ఫతేనగర్‌లో వినాయక పూజలో పాల్గొన్న కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్



కూకట్‌పల్లిలో వినాయక మండపంలో జరిగిన పూజలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ



భవానినగర్‌లో గణనాథుని మండపంలో స్థానిక నాయకులు



అంజయ్యనగర్‌లో గణపతిని దర్శించుకున్న ఎమ్మార్పీఎస్ నేతలుశ్రీకిషన్, మధుకర్, నర్సింహ



ఆంజనేయనగర్‌లోని వినాయక మండపంలో బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీష



జాహ్నవి రెసిడెన్సీ వద్ద గణపతి హోమ పూజలో కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు దంపతులు



అవంతినగర్ ఈస్ట్ రెసిడెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులతో శ్రావణ్‌కుమార్, లయన్ కోటిరెడ్డి



పూజలో కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్





శ్రీనివాసనగర్‌లో లడ్డూను దక్కించుకున్న కార్పొరేటర్ ఉప్పలూరి రాఘవేంద్రరావు

చెరువులకు నిమజ్జన శోభ

ఓల్డ్‌బోయిన్‌పల్లి: ఓల్డ్ బోయిన్‌పల్లి హస్మత్‌పేట్ బోయిన్ చెరువు వద్ద వినాయక నిమజ్జనాల కోలాహలం మొదలైంది. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ గణపతి నిమజ్జనం చూసేందుకు వస్తున్న భక్తులతో చేరువు కట్ట కిక్కిరిసి పోతుంది. మేళతాళాలు, డప్పు దరువులతో గణపతి బప్పా మోరియా.. ఆదా లడ్డు చోరియా, జైభోలో గణేశ్ మహారాజ్‌కి జై అంటూ... పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఆదివారం వినాయక నిమజ్జన వేడుకలు హస్మత్‌పేట్‌లో కోలాహలంగా కనులపండగగా జరుగుతున్నాయి. ఆదివారం ఉదయం నుంచి భక్తులు ఆటోలు, లారీలు, ట్రాక్టర్లపై తెస్తున్న వినాయకులను అక్కడ ఉన్న జీహెచ్‌ఎంసీ, రాంకీ సంస్థ సిబ్బంది క్రేన్ల ద్వారా నిమజ్జనం చేస్తున్నారు.



విగ్రహాలు, పూజ సామగ్రిని తరలింపు...

కొలనులో 5 ఫీట్ల వరకు ఉండే వినాయకులు నిమజ్జనం అయిన వెంటనే కొలను నుంచి తొలగించి అక్కడి నుంచి తరలిస్తున్నారు. చిన్న చిన్న విగ్రహాలతో పాటు పూజ సామగ్రిని ఎంటామాలజీ సూపర్‌వైజర్ స్వామి ఆధ్వర్యంలో శానిటరీ సిబ్బంది అక్కడి నుంచి తరలించి ఎప్పటి కప్పుడు స్వీపింగ్ చేస్తుండటంతో చెరువు పరిశుభ్రంగా కనిపిస్తోంది.



బోయిన్ చెరువు వద్ద నిమజ్జనం చేసిన విగ్రహాలను తరలిస్తున్న సిబ్బంది







క్లుప్తంగా

అలరించిన 'ఏ నైట్ ఆఫ్ మ్యూజికల్ బ్రిలియన్స్'

- వైట్ నాయిస్ అకాడమీ విద్యార్థుల అద్భుత ప్రదర్శన
- శాంతిసరోవర్ గ్లోబల్ పీస్ ఆడిటోరియంలో నిర్వహణ

రాయదుర్గం: సంగీత ప్రియులను 'ఏ నైట్ ఆఫ్ మ్యూజికల్ బ్రిలియన్స్' కార్యక్రమం విశేషంగా అలరించింది. గచ్చిబౌలి శాంతిసరోవర్‌లోని గ్లోబల్ పీస్ ఆడిటోరియంలో వైట్ నాయిస్ అకాడమీ విద్యార్థులు ఆదివారం రాత్రి అద్భుతమైన ప్రదర్శన నిర్వహించారు. శ్రావ్యమైన సంగతం శ్రోతలను ఎంతగానో ఆకట్టుకుంది. హుషారైన నృత్య ప్రదర్శన ప్రేక్షకులను ఉత్తేజపరిచింది. గచ్చిబౌలిలోని వైట్ నాయిస్ అకాడమీ లండన్‌లోని రాక్ స్కూల్‌తో అనుబంధంగా కొనసాగుతోంది. అకాడమీ కళాకారుల నృత్య ప్రదర్శనలతోపాటు వివిధ వాయిద్యాలపై సోలోగా ప్రదర్శనలు వారి ప్రతిభ, అంకితభావానికి నిదర్శనగా నిలిచింది. కార్యక్రమంలో అకాడమీ ప్రతినిధులు, అతిథులు వినయ్ కొల్లి, సంకేత్‌ధరోడ్, సునీల గొల్లపూడి, సునీల్ ఉద్దరాజు, కృష్ణ తులసి, వినాయకరావు,శృతి ఆర్య పాల్గొన్నారు.

బూత్ స్వశక్తికరణ్ అభియాన్

నేతలకు దిశానిర్దేశం చేసిన మాధవరం కాంతారావు



బూత్ స్వశక్తికరణ అభియాన్‌లో భాగంగా నేతలతో చర్చిస్తున్న మాధవరం కాంతారావు తదితరులు

కూకట్‌పల్లి: దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీ బలపడుతోందని కూకట్‌పల్లి అసెంబ్లీ బీజేపీ ఇన్‌చార్జ్ మాధవరం కాంతారావు అన్నారు. ఆదివారం బూత్ స్వశక్తికరణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శక్తి కేంద్రం ఇన్‌చార్జ్‌ల సమీక్ష, సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి పలు అంశాలపై నాయకులతో చర్చించారు. బీజేపీ సిద్ధాంతాలతో కూడుకున్న పార్టీ అని అన్నారు. కేంద్ర నాయకత్వం నిర్దేశించిన విధంగా 31 మందితో కూడిన బూత్ కమిటీల ఆవశ్యకతను ఇన్‌చార్జ్‌లకు వివరించారు. పటిష్టమైన వ్యవస్థ పోలింగ్ బూత్ నిర్మాణం వల్ల ఎన్నికల్లో గెలుపు సునాయాసం అవుతందన్నారు. బాలానగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు వినోద్ కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో డివిజన్ బూత్ స్వశక్తి ఇన్‌చార్జ్ శంకర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్‌రావు, డివిజన్ ఇన్‌చార్జ్ సురేందర్‌రెడ్డి, బీజేపీ నాయకులు సోమశేఖర్, రాములు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

భారీ గణనాథుడికి ప్రత్యేక పూజలు

మూసాపేట: మూసాపేటలోని నవయువక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ గణనాథుడిని మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ ఆహ్వానం మేరకు కార్పొరేటర్‌లు, మాజీ కార్పొరేటర్‌లు ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీష, ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి, కేపీహెచ్‌బీ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు, గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, బేగంపేట మాజీ కార్పొరేటర్ తరుణి నాయి, కూకట్‌పల్లి మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ సుధాకర్‌రెడ్డి గణనాథుడిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

గ్రూప్-1 పరీక్ష రద్దుపై ఏబీవీపీ నిరసన

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి నగర శాఖ ఏబీవీపీ ఆధ్వర్యంలో టీఎస్‌పీఎస్‌సీ గ్రూప్-1 పరీక్ష ప్రభుత్వ నిర్లక్ష్యంతో మళ్లి రద్దయినందుకు కూకట్‌పల్లి బస్ స్టాప్ వద్ద ఆదివారం టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ గ్రేటర్ హైదరాబాద్ వర్కింగ్ కమిటీ మెంబర్ సునీల్, ఎస్‌ఎఫ్‌డీ కో-కన్వీనర్ గోపాల్, నగర కార్యదర్శి ఆకాష్, నగర ఉపాధ్యక్షులు భరత్‌రెడ్డి, మోక్ష, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

మార్పు కోసం బీజేపీ పాదయాత్ర



వివేకానందనగర్‌లో వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి పాదయాత్ర చేపట్టిన సురభి రవీందర్‌రావు

ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్ డివిజన్ వివేకానంద విగ్రహం నుంచి ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్‌రావు మార్పు కోసం బీజేపీ అనే నినాదంతో ప్రజా సమస్యలపై పాదయాత్ర డివిజన్ అధ్యక్షుడు నర్సింగ్‌రావు అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సందర్భంగా రవీందర్‌రావు మాట్లాడుతూ.. వివేకానందనగర్, కమల ప్రసన్న నగర్, మాధవరం నగర్‌కాలనీ, సప్తగిరి కాలనీల్లో పర్యటించి అక్కడ వున్న సమస్యలను తెలుసుకున్నామన్నారు. నాలా మీద కట్టిన వంతెన చాలా ఇరుగ్గా ఉందని దానివల్ల తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు కలుగుతున్నా ఒక్క ట్రాఫిక్ పోలీస్‌ని కూడా అధికారులు నియమించటం లేదని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అదే విధంగా నాలా వంతెన ఇరువైపులా చెత్తని పడవేస్తున్నా అధికారులు చర్యలు తీసుకోవటం లేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్‌రెడ్డి, లలితారెడ్డి, మమత, సాయి, శ్రీమాన్, నరేందర్‌రెడ్డి, చారి తదితరులు పాల్గొన్నారు.

యువకులు పెద్ద ఎత్తున రాజకీయాల్లోకి రావాలి

కూకట్‌పల్లి: యువకులు పెద్ద ఎత్తున రాజకీయాల్లోకి రావాలని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పిలుపునిచ్చారు. ఆదివారం కూకట్‌పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ కొత్తూరు సీతయ్య నగర్‌కు చెందిన బీఆర్‌యస్ కార్యకర్తలు అల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షఫీ ఉద్దీన్ ఆధ్వర్యంలో 100 మంది కార్యకర్తలు డా. సత్యం శ్రీరంగం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కాండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీళ్లు, నిధులు, నియామకాలపైన ఏర్పడ్డ తెలంగాణలో సామాజిక న్యాయం, ఆత్మ గౌరవంతో అందరూ బ్రతకవచ్చు అని రాష్ట్రం తెచ్చుకుంటే ఈ బీఆర్‌యస్ ప్రభుత్వంలో అవి ఏవీ సాధ్యం కాకపోగా పేదలు ఇంకా నిరుపేదలు అయ్యారని దుయ్యబట్టారు.

◆ ఉండటానికి ఇళ్లు కూడా లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులు చాలా కష్టపడుతున్నారని, ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పరీక్షలను సరిగ్గా నిర్వహించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో అల్లాపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహయాదవ్, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు కృష్ణ రాజ్ పుత్,రంగారావు, ప్రకాష్ ముదిరాజ్, లక్ష్మీ నారాయణ, నయీమ్, అక్బర్, ఆలీబాయ్, అబ్దుల్, సలీం, ఖదీర్, ఇస్మాయిల్, సమీర్, అల్తాఫ్, సోహైల్, పటేల్ సహాబ్, రిజ్వాన్, ఇమ్రామన్, యూసఫ్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.



డా. సత్యం శ్రీరంగం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన కొత్తూరు సీతయ్యనగర్‌కు చెందిన యువకులు

'మనూ' పూర్వ విద్యార్థికి ఫొటోగ్రఫీలో మొదటి బహుమతి

రాయదుర్గం: మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థి డానీష్‌రజా ఫొటోగ్రఫీలో మొదటి బహుమతిని సాధించారు. రెండు రోజుల క్రితం జమ్మూ, కాశ్మీర్, బారాముల్లాలో జరిగిన సింగిల్ ఫొటో పోటీలో ఆయన మొదటి బహుమతిని పొందారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల(జీడీసీ) బారాముల్లా మీడియా స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో ఒక రోజు నిడివి వీడియో ఫెస్టివల్‌లో భాగంగా ఈ పోటీని నిర్వహించారు. డానిష్ రజా 'మనూ'లోని మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం విభాగంలో చదువుకున్నారు. 2022-23 విద్యాసంవత్సరంలో యూనివర్సిటీ ఫైన్ ఆర్ట్స్ క్లబ్‌కు కార్యదర్శిగా పనిచేశారు.

ఓయూలో ముగిసిన వర్క్‌షాప్

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూలో జరుగుతున్న అధ్యాపకుల వర్క్‌షాప్‌లో సినీ నటుడు కేవీ ప్రదీప్ పలు అంశాలపై ఉపన్యసించారు. ఆదివారం క్యాంపస్‌లోని సీఎఫ్‌ఆర్డీ (రౌండ్ బిల్డింగ్)లో మూడు రోజులుగా జరుగుతున్న వర్క్‌షాప్ ముగిసింది. ముగింపు కార్యక్రమానికి సీఎఫ్‌ఆర్డీ డైరెక్టర్ బూర్గుల సందీప్త అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ప్రదీప్ హాజరై మాట్లాడారు. అనంతరం వర్క్‌షాప్‌కు హాజరైన అధ్యాపకులకు సర్టిఫికెట్లు అందజేశారు.

పాదయాత్రతో సమస్యలకు సత్వర పరిష్కారం

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బాలానగర్: కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేపట్టిన పాదయాత్రలో స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు పెండింగ్‌లో ఉన్న రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం బాలానగర్‌లో స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలానగర్ డివిజన్‌లో 1 కోటి 95 లక్షల రూపాయలతో వివిధ సీసీ రోడ్ల నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు.

◆ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సహాయ సహకారాలతో ఎంతో అభివృద్ధి చేసుకున్నామని అన్నారు. భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బంది లేకుండా భూగర్భ పైపులైన్ నిర్మాణాలు కూడా చేపడుతున్నామని అన్నారు. అదే విధంగా ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలైన మంచి నీరు, రోడ్లు, విద్యుత్, పార్కులు వంటి సకల సౌకర్యాలతో ప్రజలకు అందిస్తున్నామని అన్నారు.

నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఓల్డ్ బోయిన్‌పల్లి: కూకట్‌పల్లి నియోజకవర్గంలో ప్రజల వద్దకే మన ఎమ్మెల్యే పాదయాత్రలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రజలకు ఇచ్చిన హామీలు, వారు చెప్పిన సమస్యలను విడతల వారీగా పరిష్కరిస్తూ వస్తున్నారు. దీనిలో భాగంగా సోమవారం ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో కోట్టి 37 లక్షల రూపాయల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు. డివిజన్‌లోని హరిజన బస్తీ, అంజయ్యనగర్ కమ్యూనిటీహాల్, భవానీనగర్, దక్కల బస్తీ కమ్యూనిటీహాల్, కోయబస్తీ తదితర ప్రాంతాలలో సీసీ రోడ్ల పునరుద్ధరణ పనుల ప్రారంభిస్తారని తెలిపారు. సోమవారం ఉదయం 7.30గంటలకు బీఆర్‌ఎస్ నాయకులు, స్థానికులు రావాలని కోరారు.



బాలానగర్ డివిజన్‌లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి, నాయకులు